లెనిన్‌నగర్ బస్తీని హైడ్రా నుంచి కాపాడుకుంటాం

లెనిన్‌నగర్ బస్తీలో పర్యటిస్తున్న సీపీఐ నాయకులు

ఆర్కేపురం, సెప్టెంబర్ 29 : బాలాపూర్ మండలం లెనిన్ నగర్ బస్తీలో ఆదివారం సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన లెనిన్‌నగర్‌లో ఆ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యదర్శి జంగయ్య, రవీంద్రాచారి, పర్వతాలు మాట్లాడుతూ.. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కావాలని సీపీఐ పార్టీ పోరాటం ఫలితంగా లెనిన్‌నగర్ బస్తీ ఏర్పడిందన్నారు. నేడు హైడ్రా రాకతో బస్తీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని హైడ్రా తమ పరిధిని పున సమీక్ష చేసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. బస్తీల జోలికి వస్తే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని వారు హెచ్చరించారు. పేద, మధ్యతరగతి ప్రజల జోలికి హైడ్రా వస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనాయక్, రాజు, శంకరయ్య, యాదమ్మ, అంజయ్య, నారాయణ, మైసయ్య, రేణుక తదితరులు ఉన్నారు.

దివ్యాంగులపై దాడులు అరికట్టాలి

కందుకూరులో మాట్లాడుతున్న జంగయ్య

కందుకూరు, సెప్టెంబర్ 29 : దివ్యాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని బేగంపేట్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండాక్టరు గిరి బాబు, నల్గొండ జిల్లా మర్రిగూడ ఐకేపీ, దివ్యాంగుడు నర్సింహపై దాడిచేశారని తెలిపారు. దివ్యాంగులపై దాడి చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరి బాబును ఉద్యోగం నుంచి తొలగించి అతనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి యాచారం జం గయ్య, జిల్లా నాయకులు మద్దెల బాల్‌రాజ్, గువ్వల యా దయ్య, పగడాల రాజు, సీసీ నర్సింహ పాల్గొన్నారు.

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సైదాబాద్, సెప్టెంబర్ 29 : సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీసీపీ సత్తయ్య గౌడ్ అన్నారు. ఆదివారం చంపాపేటలోని ఓనస్ రోబోటిక్, హార్ట్ ఇన్‌స్టిట్యూట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మనం రోజువారి తినే ఆహారపదార్థాల మూలంగా గుండెపోటు ఆధిక మందిలో వస్తుందన్నారు. అందు కోసం ప్రతి ఒక్కరూ రోజు తమ ఆరోగ్యాలను కాపాడుకోవటానికి నిత్యం గంటపాటు వ్యాయామం చేయాలన్నారు. భోజనం విషయంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఓనస్ హాస్పిటల్ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడుతున్న ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడిని ఆయన అభినందించారు. ఓనస్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు మాట్లాడుతూ.. నలభై ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ నిత్యం ఆర గంటపాటు వ్యాయామం చేయటంతోపాటు, రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. మటన్, చికెన్ తినవద్దని, పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓనస్ హాస్పిటల్ చైర్మన్ రామానాయుడు, డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రవి కిరణ్, సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

5కే రన్‌ను ప్రారంభిస్తున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీసీపీ సత్తయ్యగౌడ్ తదితరులు

కాలనీ అంతర్గత రోడ్ల నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు

వెంకటాద్రినగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి తదితరులు

సైదాబాద్, సెప్టెంబర్ 29 : కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటున్నట్లు సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రినగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశామని, త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ టెస్టును పరిశీలిస్తున్న అకాడమీ నిర్వాహకురాలు బాలలత

విజయవంతంగా స్కాలర్‌షిప్ టెస్ట్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 29: సివిల్స్ తమ లక్ష్యంగా పెట్టుకున్న గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, ట్రైలరో ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించారు. సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలాలత మాట్లాడుతూ ఈ టెస్టుకు సుమారు 2,500 మంది హాజరయ్యారని, టాప్ 10 విజేతలకు తమ అకాడమీలో ఉచితంగా సివిల్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా టాప్ 100 వచ్చిన వారికి ఉచితంగా సివిల్స్ మెటీరియల్స్‌ను అందిస్తామని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు తమ లక్ష్యాన్ని చేరుకోడంలో తమ వంతు వారికి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆమె తెలిపారు.

రోడ్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలి

ఆగమయ్యకాలనీలో రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 29: విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా చింతలకుంట నుంచి సుష్మచౌరస్తా వరకు చేపడుతున్న పనుల వలన పరిసర కాలనీలకు వెళ్లే రోడ్లు ధ్వంసమై ప్రజలు ప్రమాదాల బారినపడుతున్నారని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి చింతలకుంట, ఆగమయ్యకాలనీ, మల్లికార్జుననగర్ నార్త్ కాలనీల్లో ధ్వంసమైన రోడ్లను ఆదివారం ఆయన పరిశీలించారు. వాహనదారులు, ప్రజల ఇబ్బందులను తొలగించే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావు, వేణారెడ్డి, కరుణాకర్‌యాదవ్, రామేందర్, గిరిప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ అపవిత్రతపై నేడు వీహెచ్‌పీ రాష్ట్ర వ్యాప్త నిరసనలు

సుల్తాన్ బజార్, సెప్టెంబర్ 29: తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీ ఘటనను విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నదని, ఈ దుశ్చర్యకు పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి, కార్యదర్శి లక్ష్మీ నారాయణ, ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామిలు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టాలని నిర్ణయించినట్టు వారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన కూడళ్లలో ప్లకార్డులతో శాంతియుత నిరసనలతో పాటు కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు వా రు వివరించారు. ఈ నిరసన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున హాజరై శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడాలని కోరారు. ప్రధానంగా వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, శివ భక్తులతో పాటు భజన మండలి సభ్య లు, వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు, దేవాలయాల కమిటీ సభ్యులంతా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రపతి నిలయంలో కళా మహోత్సవ్

కళా మహోత్సవ్ వేడుకల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్

బొల్లారం, సెప్టెంబర్ 29: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ ప్రదర్శన మొదటి రోజు సందర్శకులను ఆకర్షించింది. దేశంలో ఈశాన్య రాష్ట్రాల వైవిధ్యభరితమైన సంస్కృతిని పురస్కరించుకొని కలర్స్ ఆఫ్ ది నార్త్ ఈస్ట్ అనే పేరుతో ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనతో ప్రారంభించినట్లు నిలయం అధికారి రజనీ ప్రియ వెల్లడించారు. 8 రాష్ట్రాల నుంచి సంప్రదాయ నృత్య రూపాలను, నృత్య కళాకారులు అలరించారు. హస్తకళలను వీక్షించడానికి ప్రజలు విచ్చేశారు. ప్రధానంగా తామర పట్టు నేయడం, కుండలు, బుట్టలు అల్లిక వంటి స్వదేశీ క్రాఫ్ట్స్ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు అక్టోబర్ 6వరకు కొనసాగుతాయని రజనీప్రియ తెలిపారు.

నోవోటెల్‌లో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్ వేడుక

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 29 : శంషాబాద్ ఎయిర్‌పోర్టు నోవోటెల్ హోటల్‌లో క్రిస్మస్ పండుగకు ముందస్తుగా ఆదివారం కేక్ మిక్సింగ్ వేడుకలు ఉత్సహభరిత వాతావరణంలో నిర్వహించారు. అతిథులతో పాటు హోటల్ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోవోటెల్ జనరల్ మేనేజర్ సుఖ్‌బీర్ సింగ్ మాట్లాడుతూ.. కేక్ మిక్సింగ్ వేడుక ప్రత్యేక సంప్రదాయమన్నారు. గత 13 ఏండ్లుగా ఈ వేడుకను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ద్రాక్ష పండ్లతో పాటు విస్కీ కలిపి తయారు చేసే ఈ కేక్‌ను క్రిస్మస్ సందర్భంగా విక్రయిస్తామన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉన్న నోవాటెల్‌కు రోజురోజుకు అతిథులు పెరుగుతున్నారని వివరించారు. వేడుకలలో పలువురు యువతీయువకులు, చిన్నారులు, హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ మిక్సింగ్ చేస్తున్న నోవోటెల్ హోటల్ సిబ్బంది

ద్రాక్ష పండ్లను తొక్కుతున్న చిన్నారులు

ఆకట్టుకున్న భరతనాట్యం

శిల్పారామంలో చిన్నారుల భరతనాట్య భంగిమ

ఉప్పల్ మినీ శిల్పారామంలో శిల్పావనకృతి, రామంలో నర్తనం, ఆర్ట్స్, కుమారి వర్షిణి శిష్యబృందంచే నిర్వహించిన భరతనాట్యం ఆహుతులను ఆకట్టుకుంది. పుష్పాంజలి, గజవదన,బేడువే, అలరింపు, అనందనర్తన, గణపతిమ్, షడాక్షరం, శంభో, బ్రహ్మమొక్కటే, మహిషాసురమర్దిని, మొదలగు కీర్తనలు ఆలరించాయి. ప్రణవి, నవ్య, చారులత, సంజీవిని, వైభవి, ఆర్య, గౌతమి. మనస్విని, భువనకృతి, అక్షర, ఆజ్ఞ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్, సెప్టెంబర్ 29

బాల సాహిత్యంతో మనోవికాసం

హిమాయత్‌నగర్‌లో బాలచెలిమి మాస పత్రికను ఆవిష్కరిస్తున్న వేదకుమార్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ తదితరులు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 29 : బాల సాహిత్యం పిల్లలకు మనోవికాసం కలిగించి విజ్ఞానం పెంచుతుందని చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ అధ్యక్షుడు మణికొండ వేదకుమార్ అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో బాల చెలిమి గ్రంథాలయాల నిర్వహణపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల చెలిమి గ్రంథాలయాలతో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి రచనల పట్ల మక్కువ పెంచుకునేలా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 15 జిల్లాలలో బాల చెలిమి గ్రంథాయాలను ఏర్పాటు చేశామని, మరో వంద ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ.. బాల సాహిత్యాన్ని మరింత పెంచేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం బాల చెలిమి ముద్రించిన మాస పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిద్ధిపేట డిగ్రీ కాలేజీ లైబ్రేరియన్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, సిటీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్, రచయిత్రి డాక్టర్ అమరవాది నీరజ, మహా అకాడమీ డైరెక్టర్ మల్లికార్జునరావు, సంఘ సేవకుడు రాజలింగం, ప్రతినిధి చంద్రమోహన్, బాల చెలిమి గ్రంథాలయ రాష్ట్ర కన్వీనర్ గరిపల్లి అశోక్ కుమార్, కోఆర్డినేటర్ ఖైజర్ భాషా పాల్గొన్నారు.

బీహెచ్‌ఈఎల్ నుంచి విజయవాడకు రెండు నూతన బస్సులు

సుల్తాన్ బజార్, సెప్టెంబర్ 29: ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా టీఎస్‌ఆర్‌టీసీ నిరంతరం కృషి చేస్తున్నదని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీలత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు పటాన్ చెరువు, బీహెచ్‌ఈఎల్, రామచంద్రాపురం నుంచి విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులకు ఆమె శుభవార్తను తెలిపారు. బీహెచ్‌ఈఎల్ డిపో నుంచి నూతనంగా ఓఆర్‌ఆర్ మీదుగా విజయవాడ వెళ్లేందుకు గాను నూతనంగా రెండు గరుడ బస్సులను సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆమె వివరించారు. ఈ నూతన బస్సులు రామచంద్రాపురం, బీరంగూడ, చందానగర్, మియాపూర్, నిజాంపేట్ క్రాస్ రోడ్స్, హౌజింగ్ బోర్డు మీదుగా జేఎన్టీయూ, రైతు బజార్, మలేషియా టౌన్‌షిప్, శిల్పారామం, సైబర్ టవర్స్, మై హోమ్ భూజా, సైబరాబాద్ కమిషనరేట్, టెలీకాం నగర్ మీదుగా ఓఆర్‌ఆర్ నుంచి విజయవాడ వెళ్ళుతాయని అన్నారు. దీంతో విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ జామ్ సమస్య నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు రాత్రి 9.30 గంటలకు, 10.30 గంటలకు రామచంద్రాపురం నుంచి ఈ బస్సులు బయలుదేరుతాయని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో విద్యుత్ తీగలకు ఇలా తీగజాతి మొక్క అల్లుకుంది. దీంతో విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. విద్యుత్ అధికారులు పట్టించుకొని కరెంట్ తీగలకు అల్లుకున్న తీగజాతి మొక్కను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - రామంతాపూర్

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 29: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి, ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్) (ఈవినింగ్) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను వచ్చే నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

మట్టిని తరలిస్తున్న లారీలు సీజ్

సీజ్ చేసిన లారీ

కీసర, సెప్టెంబర్ 29: అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను సీజ్ చేశామని సీఐ వెంకటయ్య తెలిపారు. మండలంలోని భోగారంలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల వెనుకభాగంలో రాఘవ డెవలపర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన లారీలు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయంపై ఎన్ఎఫ్‌సీనగర్ కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మట్టిని తరలిస్తున్న నాలుగు లారీలను పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ వెంకటయ్య తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చొరవ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బూర్కుంట సతీశ్

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 29 : రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మల్కారం పీఏసీఎస్ చైర్మన్ బూర్కుంట సతీశ్ తెలిపారు. ఆదివారం శంషాబాద్ మండలం మల్కారం పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ.. మల్కారం సహకార సంఘం ఇప్పటికే రూ. 19 కోట్ల టర్నోవర్ దాటిందని తెలిపారు. సంఘం పరిధిలోని రైతులంతా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. సంఘంలోని సభ్యులకు పంటరుణాలు, అదేవిధంగా రూ. 3 కోట్ల వరకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేశామని తెలిపారు. 161 మంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ రుణాలను మాఫీచేయాలని పలువురు డిమాండ్ చేశారు. సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు రవికాంత్‌రెడ్డి, లక్ష్మీకృష్ణరెడ్డి, శంకరయ్య, రెడ్యా, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.